అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

రాష్ట్ర బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టి.జి.భరత్, అధికారులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

రాష్ట్ర బడ్జెట్ కూర్పుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బిజీబిజీ

-రోజూ వివిధ శాఖల మంత్రులు, అధికారులతో సమావేశాల నిర్వహణ

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో 2025-26 బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్న సందర్భంగా గడిచిన 5 రోజులుగా బడ్జెట్ రూపకల్పనపై రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయా శాఖల మంత్రులు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు.

శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టి.జి.భరత్, ఆశాఖ అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాఖకు నిధుల కేటాయింపులపై విస్తృతస్థాయి మంతనాలు జరిపారు.

ప్రజాభీష్టం మేరకు బ్రిడ్జి నిర్మించండి

ఎన్ హెచ్ అధికారికి ఎంపీ, ఎమ్మెల్యే ల విజ్ఞప్తి

వినతి పత్రం ఇస్తున్న అంబికా, కాలవ

డి,హీరేహాళ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం లోని డి.హీరేహాల్ మండల కేంద్రం పరిధిలో 150 ఏ నెంబర్ జాతీయ రహదారిపై ప్రజాభీష్టానికి అనుగుణంగా బ్రిడ్జి నిర్మించాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ బెంగళూరు ప్రాంతీయ అధికారి బ్రహ్మోకర్ కు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. బెంగళూరులోని ఎన్ హెచ్ ఏ ఐ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఇదే అంశంపై నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి, ఆ సంస్థ ఛైర్మన్లను విడివిడిగా కలసి వినతిపత్రాలు సమర్పించిన విషయం విధితమే. బ్రిడ్జి అంచనా రూపకల్పన దిశలో రహదారిపై వాహనాల రద్దీ అంశం పై దృష్టి సారించలేదని వివరించారు. దాంతో ప్రస్తుతం పెరిగిన వాహన రద్దీ తో పాటు స్థానికులు, పాఠశాల విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. గ్రామం మధ్యలో జాతీయ రహదారిని దాటడానికి నిత్యం అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. బాక్స్ మోడల్ లో బ్రిడ్జి నిర్మిస్తున్నందున గ్రామాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు అవుతోందని వెల్లడించారు. దీని వల్ల గ్రామానికి మంచిది కాదన్న ప్రజల మనోభావాలను గౌరవిస్తూ పిల్లర్ మోడల్ లో ఫ్లై ఓవర్ నిర్మించే విధంగా సవరణ అంచనాలతో కొత్త ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలని కోరారు. బ్రిడ్జి కింద వాహనాల రాకపోకలకు వీలుగా అదనంగా మరో రెండు మార్గాలు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కాలవ తెలిపారు. దాంతో పాటు బ్రిడ్జి ఎత్తు, వెడల్పు పెంచుతామని చెప్పారన్నారు. ఆర్ ఓ ను కలసిన వారిలో ఎంపీ, ఎమ్మెల్యేల తోపాటు ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఉన్నారు.

కాసులు కురిపిస్తున్న మెడికల్ కాలేజి సిల్వర్ జూబ్లీ కార్యక్రమం

- ఇచ్చి తీరాలి అంటూ ఉన్నతాధికారి హుకుం - నిట్టూరుస్తూ డబ్బు ముట్ట చెబుతున్న డాక్టర్లు, ఉద్యోగులు విద్యార్థులు

- 70 లక్షలు దాకా వసూళ్లు - సిల్వర్ జూబ్లీ కార్యక్రమ నిర్వహణ అనంతరం అవినీతి జరిగిందో లేదో మీరే తేల్చాలి అంటూ ఎదురు ప్రశ్న

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొనే కార్యక్రమానికి ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి నిధులు రావు అన్న ఆ ఉన్నతాధికారి అదొక వైద్య విద్యాలయం. అక్కడ విద్యనభ్యసించి పట్టా చేత పట్టుకుని పలువురికి ప్రాణదానం చేసే వారీగా పేరు గడిస్తుంటారు. అలాంటి ఉన్నత విద్యాలయంలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం పేరుతో వసూళ్ల దందా నడుస్తోంది. భారీ స్థాయి వసూళ్లతో కాసులు కురిపిస్తూ నిజంగానే సిల్వర్ కొంటున్నామా అన్నట్టుగా నడుస్తోంది ఆ కార్యక్రమం. కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహణ చేయాలి, అంటూ సదరు ఉన్నత విద్యాలయ ఉన్నతాధికారి డబ్బు ఇచ్చి తీరాలి అంటూ హుకుం జారీ చేశారు. ఉద్యోగులు, విద్యార్థులు తమ గోడు వెళ్ళబోసుకోవడానికి వెళ్లగా అవేవీ తనకు పట్టనట్టుగా వారిని దండిరచి బయటికి పంపుతున్నాడు. ఇక చేసేదేమీ లేక నిట్టూరుస్తూ బాధితులు డబ్బు ముట్ట చెబుతున్నారు.

అనంతపురం జిల్లా కేంద్రంగా 2000 సంవత్సరంలో వైద్య విద్యను అభ్యసించి సంకల్పంతో మెడికల్ కళాశాలను ప్రభుత్వం ప్రారంభించింది. సరిగ్గా ఈ ఏడాదికి కళాశాల ప్రారంభించి 25 సంవత్సరాలు గడిచిన శుభ సందర్భంలో కళాశాల సిల్వర్ జూబ్లీ నిర్వహించాలని కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు అధ్యక్షతన కమిటీ నిర్ణయించింది. సిల్వర్ జూబ్లీ తో పాటు కళాశాల పూర్వ విద్యార్థులతో ఒక అల్యూమిని ఏర్పాటు చేయాలని భావించి అల్యూమిని ఏర్పాటుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ,కార్యవర్గం ఎంపిక జరిగింది దీన్ని సాకుగా చూపుతూ సిల్వర్ జూబ్లీ అల్యూమిని రిజిస్ట్రేషన్ అంటూ మెడికల్ కళాశాలలో ఉన్న 25 డిపార్ట్మెంట్ శాఖలు, 120 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్న విద్యార్థులు,200 మంది హౌస్ సర్జన్స్, 400 మంది ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులు అందరితో బలవంతంగా రూ 70 లక్షల దాకా వసూలు చేసి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయదలిచారు. ఇందులో భాగంగా ఒక్కొక్క డిపార్ట్మెంట్ నుండి లక్ష నుండి 2 లక్షలు వసూలు చేయాలని, అలాగే ఒక్కొక్క పీజీ విద్యార్థుల నుండి రూ.5వేలు వసూలు చేయాలని, వీరితోపాటు 200 మంది హౌస్ సర్జన్ల నుండి ఒక్కొక్కరితో 3000 రూపాయలు, ఎంబిబిఎస్ చదువుతున్న 400 మంది విద్యార్థులతో 8 లక్షల వరకు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని కార్యచరణ రూపొందించుకున్నారు. ఇందుకు అవసరమైన కార్యవర్గాన్ని సైతం రూపొందించి వారిచే ఈ తంతు నడుపుతున్నారు.

ఇదే కాక పీజీ పూర్తి చేసిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లు మంజూరు కోసం కళాశాలలో సంప్రదించగా వారి వద్ద నుండి రూ.10వేలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాశాలలో వివిధ అభివృద్ధి పనుల పేరుతో లక్షలు వసూలు చేసి అరకొరగా నాసిరకం పనులు నిర్వహించారని తెలిసింది. సాక్షాత్తు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ప్రోత్బలం తోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సదరు ఉన్నతాధికారి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.రూ 5 పైసలు కూడా దుర్వినియోగం కానివ్వం సిల్వర్ జూబ్లీ కార్యక్రమ నిర్వహణ కోసం చేస్తున్న వసూళ్లలో ఐదు పైసలు కూడా దుర్వినియోగం కానివ్వమని అనంతపురం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు చెప్పారు. సిల్వర్ జూబ్లీ నిర్వహణ కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రావని, అందువల్లే అందరితో చందాలు వసూలు చేసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ కళాశాల ప్రారంభించి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం. గతంలో పనిచేసిన ప్రిన్సిపాల్ దీనిపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమని, సిల్వర్ జూబ్లీ నిర్వహణ అనంతరం మిగిలిన సొమ్ము మొత్తం పూర్వ విద్యార్థుల సంఘం నిధి (అలుమని ఫండ్) లోకి జమ చేస్తాం.

బంజారాల అభ్యున్నతికి కృషి

- రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్

కేంద్రమంత్రి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

మంత్రి సత్యకుమార్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా కాకుండానే దేశవ్యాప్తంగా అభివృద్ధికి ఎన్‌డిఎ కూటమి కృషి చేస్తుందని రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని సేవాఘడ్‌లో శుక్రవారం బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర భూగర్భ జలవనరులశాఖామంత్రి సంజయ్‌రాథోడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ మహారాజ్, జగదాంబమాతకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు గావించారు. తదుపరి అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు జగన్నాథరావు జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రితో పాటు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు మాట్లాడుతూ బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు నిధులు విడుదల చేస్తుందన్నారు. సేవాఘడ్‌లో అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇరుముడి పొందిన భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, బంజారా సంఘం నాయకులు కేశవనాయక్, గిరిజన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ రమేష్‌నాయక్, రామచంద్రనాయక్, వెంకటరమణనాయక్, బాలునాయక్, అశ్వత్థనాయక్‌లతో పాటు డిఎస్‌పి శ్రీనివాస్, సిఐలు వెంకటేశ్వర్లు, ప్రవీణ్, చిన్నగౌస్, తహశీల్దార్లు ఓబులేసు, రమాదేవి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, ఫైర్ శాఖ, సమాచారశాఖ, పౌరసంబంధాలశాఖ, ఆర్టీసి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించండి

- నియోజకవర్గ విజన్ ప్రణాళికలకు సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్),ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించండి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు చాంబర్ నందు రెవెన్యూ డివిజన్లో అధికారులతో నియోజకవర్గాల విజన్ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీవోలు బాధ్యతగా పనిచేయాలి మీ డివిజనల్ లో మీకు అన్ని సర్వ అధికారులు మీకు ఉన్నాయని తెలిపారు స్కానింగ్ సెంటర్ లపై దాడులను నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులు తనిఖీ చేయాలి డివిజనల్ స్థాయి కమిటీలో లీగల్ సెల్ సభ్యునిగా నియమించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లింగ గుర్తింపు కేసులను కూడా పరిశీలించాలి అలాగే వివిధ లైసెన్స్ కలిగిన ఫార్మసీ దుకాణాలు తనిఖీలు నిర్వహించాలి ఆయా నియోజకవర్గానికి సంబంధించిన విజన్ ప్రణాళికలను, రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎలా అభివృద్ధి చేయాలి ఏ విధంగా ప్రణాళికలు అమలు చేయాలి, ప్రతికూల అంశాలు సానుకూల అంశాలపై సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు జిల్లాలో ఏఏ గ్రామాలలో టవర్లను ఏర్పాటు చేయడానికి అభ్యర్థన లేఖలు సిద్ధం చేయాలని ఆదేశించారు అందరూ ఆర్‌డిఓలు ఇంటింటికీ మాత్రమే పెన్షన్‌లను పంపిణీ చేయడానికి ఫీల్డ్ సిబ్బందికి సూచనలు ఇవ్వండి. పెన్షన్ పంపిణీల ఉల్లంఘనకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులే బాధ్యత వహిస్తారని హెచ్చరించారు.భూమి లభ్యత నివేదిక సమర్పించడానికి గ్రామాల వారీగా చెక్‌లిస్ట్‌ను సిద్ధం చేయాలి ఆదేశించారు ఫ్రీహోల్డ్ తనకల్లు తహశీల్దార్‌కు షోకేజ్ నోటీసు జారీ చేయాలని జెసి గారికి సూచించారు.పాఠశాలల హేతుబద్ధీకరణ తుది ఆమోద సమాచారాన్ని వచ్చే సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, ధర్మవరం ఆర్డీవో మహేష్, కదిరి ఆర్డీవో శర్మ, పెనుగొండ ఆర్డీవో ఆనంద్, మడకశిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, డిఇఓ కిష్టప్ప, డిఆర్డిఏ పిడి నరసయ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

కన్నుల పండుగగా శోభాయాత్ర

పెద్ద ఎత్తున కలిశాలతో మహిళలు ర్యాలీ

అనంతపురం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త బ్యూరో)

జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున మహిళలు కలిశాలతో శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక రైల్వే ఫీడర్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడురోజులు పాటు నిర్వహించే మహా కుంభాభిషేక ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వారిచే శోభాయాత్ర అనంతపురం నగరంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు.. ఆలయ ప్రధాన అర్చకులు ఏ. వి .ఎల్ .ఎన్ .శాస్త్రి, ఆలయ కమిటీ చైర్మన్ రమణారెడ్డి నేతృత్వంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శని శనివారం, ఆదివారం కూడా జరగనున్నాయి.. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హంపి పీఠాధిపతి విద్యారణ్య స్వామి హాజరుకానున్నారు. వివిధ పూజా కార్యక్రమాల్లో విద్యారణ్య స్వామి కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఇదే సమయంలో విద్యారణ్య స్వామి ప్రవచనాలు కూడా ఉండే అవకాశం ఉంది.

వివాహ వేడుకల్లో వైద్యుల ఆనంద హేళి

అనంతపురం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బాల కుమారి, డాక్టర్ కే వీరభద్రయ్య దంపతుల కుమార్తె డాక్టర్ వీర వెంకట భవ్య, డాక్టర్ నాగ సత్య సాయి కుమార్ ల వివాహ రిసెప్షన్ వేడుకలు శుక్రవారం రాత్రి స్థానిక గుత్తి రోడ్ లోని కేటీఆర్ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లా నుంచి వివిధ రంగాల్లోని ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. అనంతపురంలో ఎన్నో ఏళ్ల నుంచి డాక్టర్ వీరభద్రరావు, డాక్టర్ బాల కుమారి వైద్య సేవలు అందిస్తున్నాడంతో జిల్లాలోని ప్రముఖ వైద్యులు కుటుంబ సమేతంగా వివాహ వేడుకలకు తరలి రావడంతో ఎక్కడ చూసినా వైద్యులే కనిపించారు.. వైద్యులకు సంబంధించి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలా కనిపించింది. కొందరు డాక్టర్లు చాలా ఏళ్ల తర్వాత ఇక్కడ కలుసుకుందామని, చదువుకునే సమయంలో పలానా బెంచ్ లో కూర్చున్నామని కూడా చర్చించుకోవడం వినిపించింది..

నూతన మండల కన్వీనర్‌ను ఘనంగా సన్మానించిన ముద్దలాపురం నాయకులు

బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 14 ఆంధ్ర ప్రదేశ్



సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పాలవెంకటాపురం గ్రామము నందునూతన వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డినీ ముద్దలాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేసి శాలువులతో పూల మాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం కన్వీనర్ పాల బండ్ల. చంద్ర శేఖర్ రెడ్డిప్రసంగిస్తూ మండలం నందు ప్రతి ఒక్క కార్య కార్థనూ కలుపుకుని వైఎస్ఆర్‌సిపి పార్టీకి మరియు ప్రజలకు నాశ్రాయ శక్తులా కృషిచేస్తానని తెలియచేస్తూ నన్నునమ్మి కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించి నరాష్ట్ర అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారికి కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ శ్రీ పిడి తలారి రంగయ్య గారికి కృతజ్ఞత లు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండలం ముద్దలాపురం వైఎస్ఆర్సిపి నాయకులు మల్లేష్ పెద్ద ఆంజనేయులు పూజారి ఆంజనేయులు చంద్రన్న మారన్న సిద్ధప్ప మహేష్ రవి లింగన్న తదితరులు పాల్గొని పూలహారం సాలువతో సన్మానించారు

లక్ష్మంపల్లి గ్రామం నుండి శ్రీశైలం కొండ వరకు శివ స్వాముల పాదయాత్ర ప్రారంభం.

పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని జెండా ఊపి ప్రారంభించిన వైస్ ఎంపిపి ముత్యాలు.

సెట్టూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

జండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ.

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంనుండి నంద్యాలజిల్లా శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబసమేత శ్రీమల్లికార్జునస్వామి దర్శనార్థం... శివ దీక్ష స్వాములు పాద యాత్ర ప్రారంభించారు. ఉదయమే లక్ష్మంపల్లి శివాలయంలో శివదీక్ష ఇరుముడి పూర్తిచేసుకుని సాయంత్రం పాదయాత్రగా బయలుదేరారు. పాద యాత్రను ఆ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు మండల వైస్ ఎంపీపీ ముత్యాలు జెండాఊపి ప్రారంభించారు. శివస్వాముల పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకొని రావాలని శివుణ్ణి ప్రార్థించారు. 13రోజుల శివస్వాముల పాదయాత్రకు అవసరమయ్యే నిత్యవసర సరకులను శివ స్వాములకు అందించిన వైసీపీ సీనియర్ నాయకుడు వడ్డే ముత్యాలు శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామంనుండి శ్రీశైలంకొండవరకు శివస్వాముల దాదాపు 13రోజులు 410.2కిలోమీటర్లు పాదయాత్ర చేస్తుండడంతో వారికి అవసరమయ్యే నిత్యవసర సరుకులను శివదీక్ష స్వాములకు అందించారు.

దామోదర్ సంజీవయ్యకు ఘనంగా నివాళులు

కంబదూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మాట్లాడుతున్న తహశీల్దార్ బాలకిషన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య 14వ జయంతిని కంబదూరు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకిషన్ అధికారులతో కలిసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని పేర్కొన్నారు. ఆయనను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనరసింహులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో ఏనుము దూడ మృతి

కళ్యాణదుర్గం జనవరి 14 ప్రభాతవార్త

చిరుత దాడిలో మృతి చెందిన ఎనుము దూడ

పట్టణ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో గోపాల్ రెడ్డి కి చెందిన ఏనుము దూడను శుక్రవారం రోజున చిరుత దాడి చేయడంతో ఎనుము దూడ మృతి చెందింది. స్థానిక ప్రజలు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా అటవీ శాఖ అధికారులు చిరుత దాడి చేసిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులు పొలం పనులకు వెళ్లాలంటేనే చిరుత ఎక్కడ దాడి చేస్తుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు అని అన్నారు .కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ అటవీశాఖ అధికారులు చిరుత పట్టుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇకనైనా అటవీశాఖ అధికారులు స్పందించి చిరుత బోన్లు ఏర్పాటు చేసి చిరుతను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సైబర్ నేరాలపై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ జయనాయక్

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామంలో ఉన్న పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం అర్బన్ సీఐ జయనాయక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ వాట్సాప్ మరియు అన్లైన్ ట్విట్టర్లలో ప్రస్తుత సమాజంలో అవసరాలకు మించి డబ్బు వ్యామోహం పై కొతనత రకమైనటువంటి డిజిటల్ సైబర్ మోసాలకు పాల్పడుతున్న విషయాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సులభతరమైన జీవనానికి అలవాటు పడి ఇలాంటి సైబర్ నేరగాళ్ల పని పాట లేకుండా పలు రకాలలోన్స్ ఇస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్న వాహనంపై జాగ్రత్త వహించాలన్నారు. ఆధార్ కార్డు ఓటిపి తో పాటు తదితర అంశాలను తమ వద్ద నుండి చెప్పించుకొని సైబర్ నేరాలకు పాల్పడుతూ మోసం చేస్తున్న నేరగాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. అలా కాకుండా సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్‌చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ జయనాయక్

శ్రీవారికి చక్రస్నానం ముగిసిన బ్రహ్మోత్సవాలు

హిందూపురం టౌన్

ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

చక్రస్నానం నిర్వహించిన దృశ్యం

పట్టణంలోని శ్రీ పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. ఆలయ ఆవరణలో దేవేరులతో శ్రీవారికి చక్రస్నానం వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగీరథి నవీన్, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల

-శివరాత్రి ఉత్సవాలను కనీవిని ఎరుగని రీతిలో నిర్వహిస్తాం

-లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్

లేపాక్షి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో ఈ నెల 25 నుండి నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రాలను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామానందన్ మాట్లాడుతూ లేపాక్షి బ్రహోత్సవాల సందర్భంగా పర్యాటకులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారికి రోజుకో ప్రత్యేక అలంకరణ చేస్తామన్నారు. పర్యాటకులు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వాలంటీర్ వ్యవస్థను కూడా తీసుకరావడం జరిగిందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఆదినారాయణ, ఇఒ నరసింహమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్, దేవాదాయశాఖ సహాయకులు మల్లి, టిడిపి నాయకులు దుర్గా నాని, రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

కోడిపల్లిలో 500 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి

లేపాక్షి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అగ్నికి ఆహుతైన మామిడి చెట్లు

మండలంలోని కోడిపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో 500 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయినట్లు రైతులు నారాయణప్ప, అంజినప్ప, నాగప్ప, రంగప్ప, నంజుండప్ప, అంజినప్పలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకతాయిలు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నిప్పు పెట్టడంతో అదికాస్త మామిడితోపుకి వ్యాపించి మామిడి చెట్లు కాలిపోయాయన్నారు. 8ఎకరాల్లో 500 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితులు సంబంధిత అధికారులను కోరారు.

గర్భవతులకు అన్నదానం

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 85 మంది గర్భవతులకు వైద్యాధికారి వెంకటచిరంజీవి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు పలు సూచనలు సలహాలు అందచేశారు. మానసిక, శారీరక ఒత్తిళ్లకు గురి కారాదని సూచించారు. అలాగే క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రామామణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కరణం రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి గోపురం కలశ ప్రతిష్ట

కణేకల్లు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

కణేకల్లు గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ గోపుర కలశ ప్రతిష్ట 14వ తేదీన శుక్రవారం రోజున ఉదయం 9 గంటల 40 నిమిషాలు నుండి 10 గంటల 45 నియిషాల సమయంలో వేద పండితుల నడుమ మంత్రోచ్చారణ పూజలు చేసి కలశ ప్రతిష్ట గావించారు. ఈ కలశ ప్రతిష్ట వేడుకలు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి ఉదయము నుండి అభిషేకములు, పూజలు, హోమములు, ప్రత్యేక మంగళహారతులు ఆలయ అర్చకులు విజ్జి స్వామి, వేణు స్వామి నిర్వహించారు. 12 గంటల సమయంలో తీర్థ ప్రసాదము వినియోగం నిర్వహించారు ఉదయం నుండి దేవాలయంలో భక్తుల స్వామి వారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఆలయ కమిటీ సభ్యులు చాపిరి వెకటేశులు, అయోధ్య రామిరెడ్డి, డి.పాండురంగ శెట్టి, డి.నరసింహులు, గొర్ల సత్యనారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని గోనబావి గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠవాలలో 5వ తరగతి(ఆంగ్లమధ్యమం) ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్రీదేవి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26విద్యా సంవత్సరానికి గాను ఆంగ్ల మధ్యమంలో 5వ తరగతి ప్రవేశానికి కొరకు ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయడానికి అర్హతలు కలిగిన విద్యార్థులు ఈ నెల 15వ తేదీ నుండి మార్చి 15వ తేదీలోపు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలియజేశారు. కావున ఆశక్తిగల అభ్యర్థులు ఈ వెబ్‌సైట్ నందు తత్సబంధమైన అర్హత/వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

జిల్లాలో 1,11 ,614 మంది విద్యార్థులకు ప్రిలిమినరి స్క్రీనింగ్

- ఉచిత కంటి అద్దాలు పంపిణీ - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

జిల్లాలో 111 614మంది విద్యార్థులకు ప్రిలిమినరి స్క్రీనింగ్ చేసి, ఆ స్క్రీనింగ్ లో ఎవరికైతే కంటి సమస్యలు ఉంటాయో వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం బుక్కపట్నంలోని జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు ఉచితంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప, ఫిరోజ్ బేగం, హెచ్ఎం, ఆప్తమాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని అందులో భాగంగా ఈరోజు జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించుచున్నామని తెలిపారు కంటి అద్దాలను ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రిలిమినరి ఎగ్జామినేషన్లో దాదాపు జిల్లాలో 4000 మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్టులు సూచించారని, ఈ కార్యక్రమంతో చదువులో చాలా పెద్ద మార్పు వస్తుందన్నారు. మొహమాటంతో చాలామంది కళ్ళజోళ్ళు వేసుకునేందుకు ఆలోచన చేస్తారని, అలాంటి ఆలోచన చేయరాదని, ఇది మన ఆరోగ్యానికి, భవిష్యత్తుకు సంబంధించిన విషయమని, డాక్టర్ లు చెప్పిన విధంగా మొహమాటం లేకుండా కళ్ళజోళ్ళు ధరించాలని, ఏదైనా సమస్య వస్తే ఆ సమస్యను సరి చేసుకునే మార్గాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మనం ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు కళ్లజోళ్ళు తప్పనిసరిగా ఉపయోగించుకునేలా చూడాలని, వాటి వాడకం గురించి తెలియజేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడున్న చెట్లు వాటిని నామకరణంతో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని హెచ్ఎం ఆదేశించారు. అనంతరం నూ నూట్రిన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతి నిలయంలో ప్రారంభమైన అతిరుద్ర మహా యజ్ఞం

విశ్వశాంతిని కాంక్షిస్తూ మహాయజ్ఞం11 రోజులపాటు నిర్వహించనున్న సెంట్రల్ ట్రస్ట్

యజ్ఞ క్రతువులు ప్రారంభిస్తున్న మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ దంపతులు.

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : భగవాన్ సత్యసాయి బాబా నడయాడిన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో అతిరుద్ర మహా యజ్ఞం ఘనంగా ప్రారంభమైంది. సత్య సాయి బాబా 100 వ జన్మ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సాయి కుల్వంత్ సభా మండపంలో 11 రోజులపాటు ఈ యజ్ఞం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయి కుల్వంత్ సభా మండపాన్ని, సత్యసాయి మహా సమాధిని, సాయిశ్వర లింగాన్ని రంగురంగుల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయి స్వర లింగాన్ని మందిరం నుండి సాయి కుల్వం సభ మండపానికి వేదమంత్రోచ్చారణలతో రుత్విక్కులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్,హిమ వాహిని దంపతులు యజ్ఞక్రతువును నిర్వహించి, కలశాలను ప్రతిష్టించి జ్యోతి ప్రజ్వలన చేసి యజ్ఞ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజులో భాగంగా గణపతి పూజ, విశ్వశాంతి కోసం మహాసంకల్పం, గ్రహ ప్రీతి, పంచగవ్య గోపూజ కార్యక్రమం అత్యంత పవిత్రంగా జరిగింది. అతిరుద్ర మహా యజ్ఞ కార్యక్రమాన్ని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ యజ్ఞం 11 రోజులపాటు నిర్వహించడానికి 11 హోమ గుండాలను ఏర్పాటు చేశారు. ఈ యజ్ఞాన్ని 121 మంది రుత్విక్కులు పాల్గొని నిర్వహించనున్నారు. ఈ 11 రోజుల్లో 14,641 సార్లు రుద్ర పారాయణం,1,331 సార్లు చమకం పారాయణం జరుగుతుందన్నారు. ఈ మహా యజ్ఞంలో వందలాదిగా తరలి వచ్చిన రిత్విక్కులు, దేశ విదేశీ భక్తులు, సాయి విద్యార్థులు, సేవాదళ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తో ప్రశాంతి నిలయం పండుగ వాతావరణం నెలకొంది.

ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

పుట్టపర్తి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు దామోదరం సంజీవయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయ సారథి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేధిక వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు బంజారాల ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను జరుపుకున్నారు. సేవాలాల్ మహారాజ్ జిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన హిందూ ధర్మం యొక్క గొప్ప తనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని అదే స్ఫూర్తితో బంజారాలు ముందుకు నడవాలని బంజారా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని డంజారాలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యను వెంటనే పరిష్కరించండి.

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

జయరామప్పను సన్మానిస్తున్న పెన్షనర్లు

ప్రస్తుతం పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జయరామప్ప పేర్కొన్నారు. పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ తగ్గించిన అడిషినల్‌క్యాంటంను పునరుద్ధరించాలని అధనంగా మినహాయించి కమ్యూటేషన్న్ మొత్తం పెన్షనర్లకు రీఫండ్ చేయాలని, పెన్షనర్ల సంక్షేమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జయరామప్పను విశ్రాంతి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం కార్యవర్గ సభ్యులు, కార్యనిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

1.583 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్..

పట్టణంలో ..1.583 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భూమి పూజ చేయడం జరిగింది. హిందూ స్మశాన వాటికలో సిసి రోడ్డు మరియు సీసీ కలవల్ నిర్మాణం, ముస్లిమ్స్ స్మశాన వాటికలో జంగల్ క్లియరెన్స్ మరియు మట్టితో చదును చేసే పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడమే కాక, ప్రజల జీవన ప్రమాణాలను కూడా పెంచుతాయని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధి పై ప్రత్యేకంగా చర్చించారు. మా ప్రభుత్వ దృష్టిలో ప్రతి గ్రామం, పట్టణం అభివృద్ధి చెందడం ముఖ్యమైనది. ఈ అభివృద్ధి కార్యక్రమాలు సమాజంలో శాంతిని, అభివృద్ధిని పెంచుతాయి" అని ఆయన అన్నారు.

విచ్చలవిడిగా గవిమఠం స్థలాల సబ్ లీజులు..!

క్లాక్ టవర్ పక్కనగల స్థలంలో కొత్తగా ఏర్పాటైన కంటైనర్ దుకాణాలు, ఇదివరకే ఏర్పాటైన కూరగాయల మండీ

- జీవనోపాధులకంటూ స్థలాలు తీసుకోవడం సబ్ లీజులకు ఇవ్వడం..
- తాజాగా క్లాక్ టవర్ పక్కన కొనసాగుతున్న దుకాణాల ఏర్పాటు
- పెట్రోల్ బంకు కోసం తీసుకున్న స్థలాన్ని సబ్ లీజులకిస్తున్న వైనం
- ఇదివరకే కూరగాయాల మండీకు ఇవ్వడంతో తాండవిస్తున్న అపరిశుభ్రత
- మఠానికి నామమాత్రంగా గుత్త చెల్లిస్తూ వేలు, లక్షలు బాడుగల వసూళ్ళు
- కళ్లముందరే అన్నీ జరిగిపోతున్నా పట్టించుకోని గవిమఠం అధికారులు
- భారీగానే ముడుపులు చేతులు మారినట్లు వెల్లువెత్తుతున్న ఆరోపణలు

మరికొంత మిగిలిన ఉన్న స్థలంలో బంకు తదితరాలు

ఉరవకొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో గవిమఠ సంస్థానానికి చెందిన విలువైన స్థలాల్లో సబ్ లీజుల దందా విచ్చలవిడిగా కొనసాగుతోంది. బ్రతుకు తెరువు కోసం స్థలాలను లీజులకు తీసుకోవడం ఆపై వాటిని సొంత జాగీరన్నట్టు ఇతరులకు లక్షలాది రూపాయలు అడ్వాన్సులు తీసుకొని సబ్ లీజులకు ఇచ్చి వేలాది రూపాయలు బాడుగలు వసూళు చేసుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. తాజాగా పట్టణ నడిబొడ్డు క్లాక్ టవర్‌కు పక్కనగల మఠానికి చెందిన కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని లీజుదారులు మరికొందరికి సబ్ లీజుకు ఇచ్చి అక్కడ దుకాణాలను ఏర్పాటు చేయిస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత నాలుగైదు రోజులుగా ఇక్కడ ఈ తంతు కొనసాగుతుండగా అన్నీ తెలిసీ కూడా గవిమఠం దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈవ్యవహారంలో భారీగానే ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఉరవకొండ పట్టణం క్లాక్‌టవర్ వద్దగల సర్వే నంబర్ 475ఏ1లోని కోట్ల రూపాయలు విలువ చేసే రెండు స్థలాలను కొన్ని సంవత్సరాల క్రితం పట్టణానికి చెందిన భార్యాభర్తలకు పెట్రోల్ బంకు ఏర్పాటుకుగాను గవిమఠం అధికారులు లీజుకు ఇచ్చారు. లీజుకిచ్చిన 41 ఇన్‌టు 41 అడుగుల స్థలానికి ప్రస్తుతం 16,875 రూపాయాలు, 40 ఇన్‌టు 40 అడుగుల స్థలానికి 8,100 రూపాయలు బాడుగలను గవిమఠ సంస్థానం లీజుదారుల నుండి వసూళు చేస్తోంది. ఇక్కడ కొన్నేళ్లపాటు పెట్రోల్ బంకు నడవగా ఆపై సదరు లీజుదారులు పెట్రోల్ బంకును దాదాపు 10 సంవత్సరాల క్రితం ఎత్తేసి ప్రస్తుతం మరో చోట నిర్వహించుకొంటున్నారు. ఖాళీ అయిన స్థలంలో ఐదారేళ్ళ క్రితం నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు అడ్వాన్సులు తీసుకొని కూరగాయల మండికు సబ్ లీజుకు ఇచ్చి వేలాది రూపాయలు బాడుగను వసూళు చేసుకొంటున్నారు. దీంతో ఆ ప్రాంతంలో కూరగాయల వ్యర్థాలతో కంపుకొడుతూ కనిపిస్తుండగా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన స్థలంలో దాదాపు రెండు నెలల క్రితం ఒక దుకాణంకు, గత నాలుగైదు రోజులుగా మరికొన్ని దుకాణాలకు స్థలాలను సబ్ లీజుకు ఇవ్వడంతో అక్కడ కంటైనర్ దుకాణాలు వెలుస్తున్నాయి. జీవనోపాధుల కోసం తీసుకున్న స్థలాలను ఇతరులకు సబ్ లీజులకు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమైనా, కళ్ల ముందురే దుకాణాలు ఏర్పాటవుతున్న

ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతా

జిల్లా వైఎస్ఆర్సిపి నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

వైఎస్ఆర్సిపి జిల్లా నాయకుడు ఆలూరు సాంబశివరెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి ఆశీస్సులు తీసుకున్న అనంతపురం వైఎస్ ఆర్సీపీ నాయకుడు ఆలూరు సాంబశివా రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు నా పుట్టినరోజున నా నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీస్సులు పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ప్రత్యేక క్షణం నాకు కొత్త ఉత్సాహాన్ని, శక్తిని ఇచ్చింది. ఆయన ఆశీర్వాదంతో ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతాను అని తెలిపారు.

: కానుకను అందిస్తున్న ఆలూరు సాంబ శివారెడ్డి

: కేకు తినిపిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి

నేడు ప్రేమకు వేళాయెరా ప్రత్యేక కార్యక్రమం

అనంతపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త బ్యూరో

వినోదాత్మక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు బుల్లితెర అభిమానులకు అరుదైన కానుక అందిస్తోంది. తమ అభిమాన సీరియల్ తారలను ప్రత్యేకంగా కలిసే అద్భుత అవకాశం కల్పిస్తోంది. ఆరంభం నుండి ఆసక్తికరమైన కథ, ఆకట్టుకునే మలుపులతో కొనసాగుతున్న జీ తెలుగు సీరియల్స్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, జానకిరామయ్యగారి మనవరాలు, ఉమ్మడి కుటుంబం నటీనటులు ఈ నెల 15వతేదీ శనివారం కర్నూల్‌లో నిర్వహించనున్న ప్రేమకు వేళాయెరా కార్యక్రమంలో పాల్గొనేందుకు రాబోతున్నారు. కర్నూల్‌లోని ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ గ్రౌండ్‌లో, టిజి వెంకటేష్ ఔటర్ స్టేడియం గ్రౌండ్ వేదికగా శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రేమకు వేళాయెరా పేరుత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా జీ తెలుగు తారలు తమ అభిమానులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అభిమానుల కోలాహలంతో సందడిగా సాగనున్న ఈ కార్యక్రమంలో చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ నుండి మిత్ర (రఘు), లక్ష్మీ (గౌతమి), జాను (శ్వేత), వివేక్ (సిద్దూ), జానకిరామయ్య గారి మనవరాలు సీరియల్ నుండి ఉత్తమ్ (రాజీవ్), మైథిలి (సంగీత), మేఘసందేశం భూమి (భూమిక), యశ్వంత్, శోభితాశెట్టి, సుస్మిత, కరమ్ పాల్గొని సందడి చేయనున్నారు.

పోస్టర్

దాతల సహకారంతో నిట్టూరు నిలయాన్ని అభివృద్ధి చేస్తాం - బొల్లు శ్రీనివాసరెడ్డి

పామిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

దాతల సహకారంతో శ్రీ సరస్వతీ విద్యామంది రం(నిట్టూరు నిలయం)ను అభివృద్ధి చేస్తామని విద్యామందిరం కమిటీ ఉపాధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొనానరు. పట్టణానికి చెందిన శ్రీ భోగే శ్వరస్వామి దేవాలయం అర్చకులు దేవగుడి సోమశేఖర్‌స్వామి, కాసంశెట్టి సాయిప్రసాద్, కాసంశెట్టి విశ్వసాథ్, కల్లమడి బాలనాగరాజుగుప్తాలు ఒక్కొక్కరు రూ.2.50 లక్షల చొప్పున శుక్రవా రం విద్యామందిరం పాఠశాల నూతన భవనాల నిర్మాణం కోసం విరాళాలను అందజేశారు. ఈసందర్భంగా బొల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిట్టూరు నిలయం నిర్మాణానికి దాతలు అందిస్తున్న సహకారం మరువలే నిదని కొని యాడారు. విరాళాలను అందిస్తున్న దాతలు నిర్మాణాల్లో బాగ్వాములు అవుతూనే ఎంతోమంది చిన్నారుల భవిష్యత్తుకు తోడ్పాటును అందిస్తుండటం శుభపరిణామం అన్నారు. విరాళాలను అందించిన దాతలు మాట్లాడుతూ భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు బోధించే సంస్థగా పేరెన్నికగన్న శ్రీ సరస్వతీ విద్యామందిరం(నిట్టూరు నిలయం)కు విరాళాలను అందించటం మా అదృ ష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు రాజేంద్రప్ర సాద్, ఉపాధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి బసవరాజు, సహాయ కార్యదర్శి కాసంశెట్టి అమర్నాత్‌లు విరాళా లను అందించిన దాతలను ఘనంగా సన్మానించారు.

విరాళాలను అందించిన దాతను సన్మానిస్తున్న దృశ్యం

రేపు లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిభిరం

పామిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

స్థానిక వాసవీ కళ్యాణ మం డపం నందు ఈనెల 16న ఆది వారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వ హిస్తున్నట్లు ఆసంస్థ వ్యవస్థాక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార తెలిపారు. బెంగుళూరు శంకర కంటి అసుపత్రి కంటి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసుపత్రి వారే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిభిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తీసుకుని రావాలని ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు కోరారు.

డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

పామిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు ఈనెల 17న సోమవారం శ్రీ ప్రసన్న పార్వతీ శ్రీ భోగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు శివదీక్షా స్వాములు, భక్తాదులు నేడొక ప్రకటనలో తెలిపారు. స్వాముల వారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీ గణపతిధుర్గా సహిత శ్రీ రుద్రస్వాహాకార హోమం చేపట్టిడం జరుగుతుందన్నారు. దైవకార్యక్రమంలో భక్తాదు, ప్రజలు తరలివచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వాముల వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఘనంగా ఆలూరు సాంబ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలు

శింగనమల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త. వైఎస్ఆర్సిపి జిల్లా నాయకుడు ఆలూరు సాంబ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలు జిల్లా కేంద్రంలోని ఆలూరు సాంబశివారెడ్డి స్వగృహం నందు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. ఆలూరు సాంబశివారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు మరియు పలు చోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆలూరు సాంబశివరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తు సుఖ, సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని దేవుణ్ణి ప్రార్థించారు.

పేదలకు అన్నదానం చేస్తున్న దృశ్యం.

బావిలో పడిన కారు : ఒకరు మృతి, మరొకరు గాయాలతో బయటపడ్డ ఘటన.

నార్పల:ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ మరియు నడిమిదొడ్డి సమీపంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.కారు అదుపుతప్పి బావిలో పడిన ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.సీఐ కౌలుట్లయ్య తెలిపిన వివరాల ప్రకారం, తాడిపత్రి నుండి నార్పల వైపు వెళ్తున్న కారు రోడ్డుపై అకస్మాత్తుగా ఒక ఆవు ఎదురుపడింది.ఆవును తప్పించబోయి కారు అదుపు తప్పి బావిలోకి పడిపోయింది.ఈ ప్రమాదంలో అనంతపురం గుల్జార్ పేటకు చెందిన షాబుద్దీన్ (40) అక్కడికక్కడే మృతి చెందగా,ఆయన తోటి ప్రయాణికుడు ఇర్ఫాన్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు,ఫైర్ సిబ్బంది, స్థానికుల సహాయంతో క్షతగాత్రుడిని రక్షించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రమాదానికి గురైన ఇద్దరూ జియో కంపెనీలో ఉద్యోగులు అని గుర్తించారు.ఘటనా స్థలాన్ని శింగనమల ఎస్సై విజయ్ కుమార్,నార్పల ఎస్సై సాగర్ పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.పోలీసులు దర్యాప్తు కొనసాగి స్తున్నారు.

దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య ఎంపీపీ దాసరి సునీత

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భారతదేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య అతి చిన్నవయసులో ఉమ్మడి రాష్ట్రనికి ముఖ్యమంత్రి కావడం ఆయనకే దక్కుతుందని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. శుక్రవారం బుక్కరాయ సము ద్రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో దామోదరం సంజీ వయ్య చిత్రపటానికి జయంతి సందర్భంగ పూల మాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగ వారు మాట్ల డుతూ సంజీవయ్య ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించినప్పుడు ఎక్కడ అవినీతికి తావు లేకుండ పరిపాలన సాగించాడు ఆయన రాష్ట్రనికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీడీఓ సాల్మన్ రాజ్,బుల్లే నారాయణస్వామి, పొడరాళ్ళ రవీంద్ర,,కార్యల యం సిబ్బం ది,ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటానికి నివాళలు అర్పిస్తున్న ఎంపీపీ సునీత

రైతుకు యూనిక్ ఐడి తప్పనిసరి

జిల్లా వ్యవసాయధికారి ఉమామహేశ్వరమ్మ

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భూమి ఉన్న ప్రతి రైతుకు యూనిక్ ఐడి (విశిష్ట గుర్తింపు సంఖ్య) తప్ప నిసరి అని జిల్లా వ్యవసాయధికారి ఉమామహేశ్వరమ్మ రైతులకు తెలియ జేశారు.మీ యెక్క రైతుసేవా కేంద్రం ఇన్‌చార్జిని కలసి రిజిస్ట్రేషన్ చేయిం చుకోవాలన్నారు. శుక్రవారం బుక్క రాయసముద్రం మండల పరిదిలోని బి.కొత్త పల్లి గ్రామంలో జరుగుచున్న రిజిస్ట్రే షన్ పరిశీలించారు.అనంతరం వారు రైతులతో మాట్లడుతూ ఈ రిజిస్ట్రేషన్ వలన రైతులకు సబ్సిడి విత్తనాలు పంపిణి, పంటనమోదు,పంట ఉత్పత్తులను మద్దతు ధరలతో అమ్ముకోవడానికి, పంటనష్టపరిహారం పొందడానికి, వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ధరల పై పొందడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి ఉపయోగపడు తుంద న్నారు.రైతులందరు త్వరిత గతిన ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రైతులందరికి వాట్సాఫ్ గ్రూప్‌ల ద్వారా తెలియజేసి రిజిస్ట్రే షన్ పూర్తిచే యాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, పట్టుపరిశ్రమ సహాయకుడు రమాకాంత్, బహు ళార్త విస్తరణ అధికారి చౌడేశ్వరి గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

సైబర్ నేరాలను నియంత్రించడం, అరికట్టడం కోసం ప్రజలు అవగాహన కలిగి వుండాలని అనంతపురం జిల్లా ఎస్‌పి ఉత్తర్వుల మేరకు అనంతపురం టూటౌన్ పోలీసుస్టేషన్ సిఐ, ఎస్ఐలు పేర్కొన్నారు. టూటౌన్ స్టేషన్‌కు కేటాయించి డిస్‌ప్లే వాహనం ద్వారా శుక్రవారం ఎన్ఆర్ జూనియర్ కళాశాల, ఎస్ఎస్‌బిఎన్ నియర్ కళాశాల, ఐటిఐ గర్ల్స్, బాయ్స్ కళాశాల, ఎస్‌వి డిగ్రీ కళాశాల, ఎస్‌వి జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల, విద్యుత్ నగర్ సర్కిల్‌లో అనంతపురం టూటౌన్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్, హెడ్‌కానిస్టేబుల్ వసీంఅక్రమ్, రాజశేఖర్, పోలీసు నాగభూషణం కలిసి దాదాపు 1500 మంది విద్యార్థులకు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ వారిలో చైతన్యం తీసుకొస్తూ సైబర్ నేరాలు జరగకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, సూచనలను తెలియచేశారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీ శివకృష్ణసాయి వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురంలో వున్న శ్రీశివ కృష్ణసాయి వృద్ధాశ్ర మంలో శుక్రవారం బిజెవైఎం సోషల్ మీడియా స్టేట్ కోకన్వీనర్ గజ్జల పృథ్వినాథ్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గజ్జల పృథ్వినాథ్‌రెడ్డి తన కుమార్తె గజ్జల నిషికారెడ్డి 2వ జన్మది నం సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కర్నూల్ జిల్లా ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు హరీష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు నాగరాజు, బిజెపి రూరల్ అధ్యక్షులు శేషానందరెడ్డి, రాంబాబు, నారాయణస్వామి, శివారెడ్డి, హనుమంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు కృష్ణమోహన్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శుక్రవారం తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప పర్యటనకు వచ్చిన సందర్భంగా రమేష్‌రెడ్డి ఆయనను కలిసి పలు విషయాలపై చర్చించినట్లు తెలిసింది.

ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అవినీతి రాజ్యమేలుతోంది

- విధులకు 113 రోజులు డుమ్మా - మింగేసిన హెచ్‌డిఎఫ్ నిధులు - ఆరేళ్లుగా ఇక్కడే తిష్ట

ముదిగుబ్బ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ముదిగుబ్బ ప్రభుత్వాసుపత్రిలో అవినీతి రాజ్యమేలుతోంది. గత ఆరు సంవత్సరాలుగా ఇక్కడే వైద్యాధికారిగా తిష్టవేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆసుపత్రి అభివృద్ధికి వచ్చిన నిధులను కూడా దుర్వినియోగం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. 2019 నుండి డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొం టున్నారు. గతంలో 113 రోజులు ఎటువంటి అధికారికంగా సెలవు తీసుకోకుండా విధులకు హాజరు కాకుండా కేవలం తనకు సంబంధించిన ప్రైవేటు ఆసుపత్రి లోనే తిష్టవేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వున్నాయి. అయితే ఇవన్నీ తెలిసి కూడా ఉన్నతాధికారులు ఆయనపై చర్యలు తీసు కోకుండా మిన్నకుండి పోతున్నారు. ప్రభుత్వం నుండి ఆసుపత్రి అభివృ ద్ధికి వచ్చే నిధులు కూడా మింగేసినట్లు బహిరంగంగానే ప్రజలు చర్చించు కుంటున్నారు. స్థానికంగా ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహించకపోగా అతడు ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు క్లీనిక్‌లోనే ఎప్పుడూ బిజీ బిజీగా గడుపుతున్నాడన్న అపవాదులు కూడా మూటకట్టుకున్నారు. కోవిడ్ సమయంలో కూడా విధులకు హాజరు కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కేవలంనధనార్జనే ధ్యేయంగా తన ప్రైవేటు క్లీనిక్ ద్వారా అక్రమార్జనకు తెర లేపారన్న విమర్శలు లేకపోలేదు. ఆయన ఇటీవల కొన్ని కారణాల వల్ల దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు.

అప్పటి వరకు డ్రాయింగ్ ఆఫీసర్‌గా కొనసాగు తున్న ఆయన బదులుగా మరొక వైద్యాధికారిణికి బాధ్యతలు అప్పగించారు. అయితే తిరిగి విధుల్లోకి చేరినప్పటి నుండి డ్రాయింగ్ ఆఫీసర్ గా కొనసాగాలనే ఉద్దేశ్యంతో సహచర డాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి డ్రాయింగ్ ఆఫీసర్‌గా తనకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పావులు కదుపుతున్నాడన్న ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన విధులకు డుమ్మా కొట్టి ఎంఎల్ హెచ్‌పిలకు బాధ్యతలు అప్పగిస్తున్నాడని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ఎంఎల్‌హెచ్‌పిలు సబ్‌సెం టర్ల లో విధులు నిర్వహి ంచాల్సి వుంది. అయితే ఇందు కు విరుద్ధంగా ఆ డాక్టర్ వారిని పిహెచ్‌సిలో విధులు నిర్వహించేలా వారికి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా కిందిస్థాయి సిబ్బందికి ఇబ్బందులు పెడుతున్నాడన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. తన సొంత లాభం కోసం అవసరం లేకున్నా రోగులకు ఆసుపత్రిలో వున్న ల్యాబ్‌కు కాకుండా బయట ల్యాబ్‌లకు సంప్రదించేవిధంగా వ్యవహరిస్తున్నాడని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకునితో ములాకత్ అయి కమీషన్లకు కక్కుర్తి పడుతున్నాడని పలువురు రోగులు వాపోతున్నారు. ఇన్ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారులకు తాయిలాలు సమర్పించి తనకు అనుకూలంగా మార్చు కుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని బాధిత రోగులను కాపాడాల్సి వుందని మండల ప్రజలు కోరుతున్నారు.

ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్యం

ఘనంగా మాజీ సిఎం దామోదరం సంజీవయ్య జయంతి

ఓబుళదేవరచెరువు, జనవరి 14, ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఎంపీపీ తుమ్మల పర్వీన్‌భాను, ఎంపిడీఓ రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ అనంతాచారి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ... దేశంలో తొలి దళిత ముఖ్య మంత్రిగా పదవి చేపట్టి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య అన్నారు. పాల నలో తనదైన ముద్ర వేసి ప్రజల హృదాయల్లో చిరస్థాయిగా నిలిచిపో యారన్నారు. అయన ఆశయాలు అందరికి ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రమణానాయక్, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభరెడ్డి, ఉపాధి హామీపథకం సిబ్బందితో పాటు టిడిపి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న ఎంపీపి, అధికారులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఓబుళదేవరచెరువు, జనవరి 14, ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన సాంఘిక భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి వెంకట రమణ, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ అనంతాచా రిలు వసతి గృహ అధికారి సరస్వతికి సూచించారు. శనివారం సాయంత్రం హాస్టల్‌ను వారు ఆకస్మిక ంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, హాస్టల్ గదులు, మరుగదొడ్లు, తాగునీటి సదుపాయం, స్టోర్ రూంలను పరిశీలిం చారు. హాస్టల్ నొలకొన్న సమస్యలను వెల్ఫేర్ ఆఫీసర్ సరస్వతి అధికారులకు వివరించారు. అధికారులకు తెలిచేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాదించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న తహశీల్దార్

ఆధార్ నమోదులో అక్షర దోషాలు ఉండొద్దు

ఓబుళదేవరచెరువు, జనవరి 14, ప్రభాతవార్త : ఆధార్ నమోదు ప్రక్రియలో ఎటువంటి అక్షర దోషాలు లేకుండా చూసుకోవాలని ఎంపిడీఓ రాబర్ట్ విల్సన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్ వాడీ కేంద్రంలో 0-6 చిన్నారుల ఆధార్ నమోదుపై అంగన్‌వాడీ కార్యకర్త జయమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి కాంతమ్మలకు పలు సూచనలు చేశారు. ఆధార్ కార్డు ప్రామాణికం అని సమాచారం నమోదు ఎటువంటి అక్షర దోషాలు లేకుండా చూసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఇతర ప్రభుత్వ పథకాల్లో ఆధార్ కార్డు ఉన్న సమాచారం ఖచ్చితంగా ఉంటే భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. అనంతరం పిల్లల హాజరు పట్టికను పరిశీలించి, పౌష్టికాహార పంపిణీపై బాలింతలు, గర్భిణిలను అడిగి తెలుసకున్నారు. ఈ సమావేశంలో హెల్పర్ నాగలక్ష్మితో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

చిన్నారుల తల్లులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

తాగునీటి సమస్యను పరిష్కరించండి - కత్తిమానుపల్లి గ్రామస్తులు

- ఓ పార్టీ నాయకుని పేరును సూచించిన ఈఒ - ఆశ్చర్యపోయిన గ్రామస్తులు

యాడికి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

తమ గ్రామానికి గత ఐదు రోజుల నుండి తాగునీటి సమస్య ప్రబలంగా వుందని ఆ సమస్య పరిష్కరించాలని కత్తిమానుపల్లి గ్రామస్తులు యాడికి పంచాయతీ ఈఒ అశ్వత్థమనాయుడు వద్ద మొర పెట్టుకోగా ఓ పార్టీ నాయకుని పేరు చెప్పి అతని వద్దకు వెళ్లండి సమస్య పరిష్కా రమైతుం దని సూచించడంతో ఆ గ్రామ స్తులు ఆశ్చర్య పోయారు. యాడికి పంచాయతీ పరిధిలోని కత్తిమానుపల్లి గ్రామంలో గత ఐదు రోజుల నుండి తాగునీటి సమస్య అధికంగా వుందని మూగ జీవాలు సైతం తాగునీరు లేక విలవిల లాడుతున్నాయని సమస్య జటిలమై ఆ సమస్యను పరిష్కరించమని యాడికి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచు అనురాధను సంప్రదించారు. అయితే తాము నిర్వర్తిస్తున్న పనులకు ఈఒ బిల్లులు మంజూరు చేయడం లేదని ఆమె తెలుపగా వెంటనే గ్రామస్తులు ఈఒ అశ్వత్థమనాయుడుకు ఫోన్‌లో మాట్లాడారు. ఆయన సర్పంచుతో సంప్రదించి సమస్య పరిష్కరిస్తానని చెప్పకపోగా వింతగా ఓ అధికారపార్టీ నాయకుని పేరు సూచించి అతని వద్దకు వెళ్లండి సమస్య పరిష్కారం అవుతుందని విడ్డూరంగా చెప్పడంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. సమస్యను పరిష్కరించాల్సిన సంబంధిత ఆ అధికారే ఇలా నాయకుని పేరు చెప్పడం ఏంటంటూ తమలో తామే గోసుక్కుంటూ వెళ్లడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుధీర్‌రెడ్డి, సుంకన్న, నాగరాజు, రామాంజి, హనుమన్న, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను తెలుపుకుంటున్న కత్తిమానుపల్లి గ్రామస్తులు

బిజెపి నూతన జిల్లా, మండల అధ్యక్షులకు సన్మానం

అమడగూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ శ్రీసత్య సాయి జిల్లా, అమడగూరు మండల అధ్యక్షులుగా ఎన్నికైన జిఎం శేఖర్, రామిశెట్టి వేమనారాయణలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. వై ద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, అమడగూరు మండల అధ్యక్షులు రామి శెట్టి వేమనారాయణలను ధర్మవరంలో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమగట్ట విష్ణువర ్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఏఆర్ఒ ఉత్తంరెడ్డి, రాయలసీమ జోనల్ ఇన్‌చార్

ఆయూష్ ఆసుపత్రుల్లో వైద్య పారామెడికల్ పోస్టులను భర్తీ చేయాలి

- 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయూష్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయండి

- మంత్రి సత్యకుమార్‌కు విన్నవించిన రాష్ట్రీయ ఆయూష్ మెడికల్ ఆసోషియేషన్

పామిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తింగా ఆయూష్ హాస్పిటల్స్‌ల్లో ఖాలీగా ఉన్నటువంటి వైద్య పారామెడికల్ పోస్టులను భర్తీ చేస్తూనే 50 పడకల ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్‌ను నిర్మించాలని రాష్ట్రీయ ఆయూష్ మెడికల్ ఆసోషియేషన్ అద్యక్షులు డాక్టర్ బండారు నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, దక్షణాది రాష్ట్రాల కో-ఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిని నాగేశ్వర్‌రావు, ఉపాద్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమూర్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని అందజేసి వారు ఆయుర్వేధం, హోమియోపతి, యునాని, నాచురోపతి వైదుల సమస్యలను వివరించారు.

జాతీయ ఆయూష్ మిషన్ (నామ్) లోని ముఖ్యబాగాలలో ఆయూష్ వైద్యసేవలు, ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ (ఏఏఎం ఆయూష్), ఆయూష్ విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. నేషనల్ ఆయూష్ మిషన్ ద్వార అమలు చేయాల్సిన వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్తూ సుప్రజ ఆయూష్ వెటర్నల్, నియో-నేటల్ ఇంటర్వెన్షన్ మాతా శిశు సంక్షేమంలో ఆయూష్ వైద్యాన్ని అందించాలని కోరారు. పాఠశాలల విద్యార్థులకు ఆయూష్ అవగాహణ కార్యక్రమాలను చేపట్టాలని ఆయూష్ మెబైల్ మెడికల్ యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. కారుణ్య ఆయూష్ వైద్యంతో దీర్ఘకాలిక రోగాలకు పొలియేటివ్ సర్వీసెస్ కొన సాగించాలని, ఆయూష్ గ్రామ్ ఎంపిక చేసిన గ్రామాల్లో ఆయూష్ వైద్యం అందించేలా చర్యలు చేపట్టాని తెలియజేశారు. ఆయూష్ హెల్త్, వెల్నెస్ సెంటర్లలో క మ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా ఆ

.మంత్రి సత్యకుమార్‌ను సత్కరిస్తున్న ఆయూష్ వైద్యులు

యూష్ వైద్యులను నియ మించాలని, జాతీయ హెల్త్ మిషన్ ద్వార అమలవుతున్న ఆర్‌బి ఎస్‌కే కార్యక్రమంలో ఇది వర కటిలా ఆయూష్ వైద్యలను నియామకం చేపట్టాలని, ఎన్ఆర్‌హెచ్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయూష్ వైద్యులను రెగ్యులర్ పోస్టుల్లో నియమిం చాలని తెలియజేయగా అందుకు మంత్రి సత్యకుమార్ సానుకూలంగా స్పందించాలని వెల్లడించారు. రాష్ట్రీయ ఆయూష్ మెడికల్ ఆసోషియేషన్ ప్రతినిధులు మంత్రి సత్యకుమూర్‌ను ఘన ంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో డాక్టర్ జి.రవి కుమార్, డాక్టర్ మాలిక్, ఇతర ఆయూష్ వైద్యలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడ్డ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎపియుడబ్ల్యూజె అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

పుట్టపర్తి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి సానుకూలంగా స్పందించి ఆదరిస్తున్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులకు ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.పుల్లయ్య, డి.బాబులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం ధర్మవరం శివారు ప్రాంతంలోని సి ఎన్ బి ఫంక్షన్ హాల్ లో ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా విస్తృతస్థాయి సదస్సును విజ యవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వారు పేరుపేరున ధన్యవాదాలు తెలియ్య జేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆత్మీయ అతిథులుగా ధర్మవరం ఆర్డీవో ఏ.మహేష్, నాయకులు పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్‌రెడ్డి, ప్రత్యే క ఆహ్వానితులుగా రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ.వి.సుబ్బా రావు, ఐజేయు జాతీయ కార్యదర్శి సోమ సుందర్, కార్యవర్గ సభ్యులు సురేష్ కుమార్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అధ్యక్షులు ఏచూరి శివ తదితరులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వెలిబుచ్చారు. అలాగే ఈ సదస్సును విజయవంతం చేసిన జిల్లాలోని జర్నలిస్టు మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

అలాగే జర్నలిస్టుల డిమాండ్ల పరిష్కారం కొరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, రెవిన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్, సమాచార శాఖ మంత్రి పార్థసారథి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు మరియు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తదితరులతో జర్నలిస్టుల సమస్యలపై చర్చించి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం ముదా వహం అన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డు మంజూరు, హెల్త్ కార్డు, పాత్రికేయులకు ఇంటి స్థలాలు గృహ నిర్మాణాలు, ధర్మవరం పుట్టపర్తి ప్రాంతంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం తదితర అంశాలను పరిశీలించి వీలైనంతగా జర్నలిస్టు సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి పరిటాల రవీంద్ర ఫౌండే షన్ ఆధ్వర్యంలో ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఏపీయూడబ్ల్యూజే సంఘానికి రూ.1 లక్ష రూపాయల విరాళాన్ని నాయకులు పరిటాల శ్రీరామ్ ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో జర్నలిస్టుల సంక్షేమనిధికి విరాళం అందించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు లక్ష రూపాయలు, అలాగే కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఒక లక్ష రూపాయల విరాళం అందించారన్నారు. ప్రెస్ క్లబ్‌నిర్మాణానికి ఎంపి గ్రాంట్ నిధులను మంజూరు చేస్తామని ఎంపి బి.కె. పార్థసారథి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని, ఇదే విధంగా మున్ముందు జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు. జర్నలిస్టు మిత్రులు ఇదే స్ఫూర్తితో ఐక్యతను చాటుతూ తమ సమస్యలు పరిష్కారానికి సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.

వైభవంగా ఏకశిలా హనుమాన్ కుంభాభిషేకం

. వేడుకల్లో ఎంపీ అంబిక

పూజల్లో మున్సిపల్ చైర్మన్ రమేష్

హాజరైన వైసీపీ ఇన్చార్జి దీపికా వేణు రెడ్డి

హిందూపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాయలసీమలోనే అత్యంత ఎత్తైన ఏకశిలా భారీ హనుమాన్ ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉదయం హను మాన్ విగ్రహానికి భారీ క్రేన్ సహాయంతో మహా కుంభాభిషేకాలు నిర్వహించారు. తదుపరి 108 కళశాలను ఏర్పాటుచేసి విశేష పూజ కైంకర్యాలను చేశారు. మధ్యాహ్నం కళాశాభిషేకం నిర్వహించిన తర్వాత భక్తులకు అన్నసంతర్పణ చేశారు. స్వామివార్ల వెండి కవచాల కోసం దాదాపు 5 లక్షల రూపాయలను డాక్టర్ జక్కా నరేంద్ర కుమార్ విరాళంగా అందజేశారు. వేడుకల్లో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాల కృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, జనసేన నాయకులు నిమ్మ కాయల రాము మొదలగువారు హాజరయ్యారు. అదేవిధంగా వైఎస్సార్సీపీ నియోజ కవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి దంపతులతో పాటు ఆ పార్టీ రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, చారు కీర్తి, టిడిపి నాయకులు మంచాల మారుతి, ఈడిగ రామకృష్ణప్ప, దేవేంద్రప్ప, ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేఖర్ గౌడ్ మొదలగు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భావి తరాలకు స్ఫూర్తి దామోదర సంజీవయ్య జీవితం : జెడ్పి చైర్మెన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ. ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భావి తరాలకు స్ఫూర్తి దామోదర సంజీవయ్య జీవితమని జెడ్పి చైర్మెన్ బోయ గిరిజమ్మ కొనియాడారు. దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మెన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ నేటి తరం దామోదరం సంజీవయ్య ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్య మంత్రిగా దామోదరం సంజీవయ్య విశేష సేవలు అందించారని, తెలుగు, ఇంగ్లీషు లో అనర్గళంగా మాట్లాడగలిగిన వ్యక్తి, గొప్ప వక్త దామోదరం సంజీవయ్య అని కొనియాడారు. తన విద్య, రాజకీయ ఎదుగుదలకు కులం, పేదరికం అడ్డుకాలేదని భావి తరా లకు దామోదరం సంజీవయ్య స్ఫూర్తిగా నిలిచారని, భావి తరాలు వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ రామ చంద్రా రెడ్డి, డిప్యూటీ సిఈఓ వెంకట సుబ్బయ్య ,కార్యాలయ పరిపా లనాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పి చైర్మెన్ బోయ గిరిజమ్మ

ప్రతి 15 రోజులకు ఒకసారి బాబా శత జయంతి ఉత్సవాల సమీక్ష

- జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

శ్రీసత్యసాయిజిల్లా,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:

భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు నవంబర్ నెల 2025 జరగనున్న నేపథ్యంలో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు ఉంటాయని, అందుకు ఆయా శాఖ అధికారులు సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాబోయే శ్రీ సత్య సాయి బాబా 100 జయంతి ఉత్సవాలపై ముందస్తు ఏర్పాట్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసత్య సాయి ట్రస్ట్ సంబంధించిన అధికారులు రోమల్, చలం, డీఎఫ్ఓ చక్రపాణి, ఎస్పీడీసీఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిపిఓ, డి.ఎస్.పి, ఆర్డిఓ ఆధ్వర్యంలో పార్కింగ్ స్థల పరిశీలన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు, టూరిజం ఆధ్వర్యంలో బాబా పుట్టిన స్థలం, బాబా తల్లి ఉన్న ప్రాంతాలను గుర్తించి సుందీకరణ పనులు చేపట్టటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనితెలిపారు. విమానాశ్రయము, ఆర్టిసి బస్టాండు, చిత్రావతి నది సుందీకరణ పనులు, మొబైల్ టాయిలెట్స్, రవాణా సేవలు, సురక్షితమైన తాగునీరు, తాత్కాలిక బస్ స్టేషన్లు, తాత్కాలిక వసతికి సంబంధించిన, మొదలైనవి మీరు చేపట్టబోయే పనులకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెస్టిగేటు, సబ్ స్టేషన్, పెట్రోల్ బంకు నుండి వై జంక్షన్ వరకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, నవంబర్ మా సంలో, ఉత్సవాలు నిర్వ హించడం జరుగు తుందని తెలిపారు, ఉత్సవాలు జరిగే సమయంలో ప్రజలకు అవసరమైన త్రాగునీటి ఎంత అవసరమో 30 ట్యాంకర్లు అవసరమా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ప్రశాంతి గ్రామం, సాయి నగర్, గోకులం వద్ద ఉన్న ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్, డి.ఎస్.పి, వారి ఆధ్వర్యంలో, బుక్కపట్నం, కర్ణాటక నాగేపల్లి, ఫైర్ ఆఫీసు ఎదురుగున్న ప్రభుత్వ భూములను వాహనం పార్కింగ్ స్థలాల ఎంపిక ప్రక్రియ పరిశీలించాలని, శానిటేషన్ కొరకు, ఇతరు మున్సిపాలిటీల నుంచి, అనంతపురం నుంచి సిబ్బందిని నియమించుటకు జాబితాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు టూరిజం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు, మత్స్యశాఖ ఆధ్వర్యంలో చిత్రావతి నది నందు గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని తెలిపారు, ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, పుట పర్తి ఆర్డిఓ పర్యవేక్షణలో కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్, ఆర్డీవో సువర్ణ, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలి

- సంయుక్త కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందిం చాలని సంయుక్త కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పేర్కొన్నారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జెసి, జెడ్‌పిచైర్‌పర్సన్, డిఆర్ఓ, వివిధ దళిత సం ఘాల నాయకులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, జిల్లా అది.కారులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆద ర్శప్రాయులన్నారు. జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు రూపమైన దామోదరం సంజీవయ్య జయంతి సభలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ సమాజంలో ఎవ్వరూ తక్కువ కాదని దృఢ సంకల్పం, చిత శుద్ధి, దీక్షాదక్షతలు వుంటే ఎలాంటి పదవినైనా ఆధిరోహి ంచవచ్చని నిరూపి ంచిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. కెఆర్ఆర్‌సి డిప్యూటి కలెక్టర్ తిప్పేస్వామి మాట్లాడు తూ దేశానికి, రాష్ట్రానికి సేవ చేసిన వారు ఎంతో మంది వున్నారన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్ దాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆయన కృతజ్ఞత తెలియచేశారు. రాయల సీమ ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు అక్కులప్ప మాట్లాడుతూ పేదరికంలో పుట్టి ముఖ్యమంత్రి అయిన తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య చరిత్రలో నిలిచిపో యారన్నారు. సమత సైనిక్ దళ్ జిల్లా అధ్య క్షులు ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వమే దామోదరం సంజీవయ్య విగ్రహాలను ఏర్పాటు చేయా లని కోరారు. కాంగ్రెస్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సాకే శంకర్ మాట్లాడుతూ స్వాత ంత్ర్యం వచ్చాక రెండవ ముఖ్యమంత్రి అగ్రకులాకు చెందిన వ్యక్తులను నియమి ంచాలన్నప్పుడు దళిత కులానికి చెందిన దామోదరం సంజీవయ్యకు ముఖ్య మంత్రి పదవి దక్కిందన్నారు. సామాజికవేత్త, రచయిత కృష్ణమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య వృద్ధాప్య ఫించన్లు, మధ్యాహ్న భోజనం పథకం, నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు చేశార న్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు జె.రామన్న మాట్లాడుతూ దామో దరం సంజీవయ్య సూర్తిని కొనసాగిం చాల్సిన అవసరం వుందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు 25 రూపాయల వృద్ధాప్య ఫించన్లు మంజూరు చేశారన్నారు. అనంతరం పలువురు వక్తలు దామోదరం సంజీవ య్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షే మశాఖ ఇన్‌చార్జ్ డిడి రాధిక, జిల్లా అధికా రులు, వివిధ సంఘాల నాయ కులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య చిత్రపటం నివాళులు అర్పిస్తున్న దృశ్యం

హాజరైన అధికారులు

రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

గార్లదిన్నె మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ ఆవరణంలో జరిగిన రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ గార్లతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలు అందజేశారు... అలాగే నియోజకవర్గలోని ఆసుపత్రుల అవసరాలు మరియు ఇతర వైద్య సంబంధిత సౌకర్యాల గురించి మంత్రి సత్యకుమార్ గారిని నిధులు కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ భావిభారత పౌరుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ఎంత పెద్ద పీట వేస్తుందో చెప్పేందుకు ఈ కార్యక్రమం నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 2020 నాటికి అంధత్వం రేటును 0.3 కి తగ్గిందన్నారు.ఈ మహోన్నత పథకం ద్వారా కంటి సంబంధిత చికిత్సలు మెరుగుపడి, మిలియన్ల మంది ప్రజలు అంధత్వం నుంచి బయటపడ్డారు. నేత్ర దానంతో పాటు అవయవ మార్పిడి ప్రోత్సాహంతో దాతల సంఖ్య పెరిగిందన్నారు.ప్రతీ ఒక్క రూ నేత్రదానానికి ముం దుకు రావాలి.వైసిపి చేతగాని పాలనలో అంబు లెన్సులు అందు బాటులో లేక శవాలను బైక్స్ పై తరలించిన ఎన్నో సంఘ టనలను చూశామన్నారు. కానీ మనందరి మంచి ప్రభుత్వంలో అలాంటి దుర్ఘ టనలకు తావు లేకుం డా చంద్రబాబు పటిష్ట చర్యలు చేపట్టారు. సమర్థ వంతంగా అంబులెన్స్ సేవలు అందేలా చూసుకు ంటున్నారని తెలిపారు. వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్ర మంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, కూటమి మండల నాయ కులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు

ముగిసిన కొండమీదవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని దేవరకొండ అగ్రభా గంలో వెలసిన శ్రీ కొండమీ దవేంకటరమణస్వామి బ్రహ్మో త్సవాలు ముగిశాయి.ఈ ఉత్స వాలు మాఘ శుద్ధ అష్టమి నుం డి ప్రారంభమైయి బహుళ విది య వరకు 10 రోజులు నిర్వ హించారు.ఒక్కోరోజు ఒక్కోక్క వాహనం మీద శ్రీ వెంకటేశ్వర సామి సతీ సమేతంగా భక్తులకు దర్శనమిచ్చి గ్రామంలోని పురవీ దులగుండా శ్రీవారు ఊరేగారు.చివరిరోజున స్వామి వారిని కొండ పైకి తీసుకపోయి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి సాయింత్రం గ్రామంలోకి తీసుకొచ్చి స్వామివారికి వసంత స్నానాలు చేసుకుంటూవచ్చారు.చివరి రోజు స్వామివారు హంసవాహనం పై దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యలు దేవాదయశాఖ,గ్రామపెద్దలు తదితిరులు పాల్గొన్నారు.

హంస వాహనం పై దర్శనమిచ్చిన కొండమీద రాయుడు

హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి - జిల్లా ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని జిల్లా ఎస్‌పి జగదీష్ పేర్కొన్నారు. ఈ నెల 15 నుండి జిల్లాలో పోలీసు, ఆర్టీఏ, రెవెన్యూ య ంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని ఎస్‌పి తెలియచేశారు. ఇందులో భాగంగా రోడ్డు సేఫ్టీపై వివిధ రూపాల్లో ప్రజల్లో అవగహన తీసుకొచ్చామన్నారు.

జిల్లాలో దాదాపు 500 కిలోమీటర్ల దాకా జాతీయ రహదారులు వున్నాయని, ఇదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని, గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 300 మంది వరకు చనిపోయారని, 250 నుండి 280 మంది వరకు గాయాల పాలయ్యారన్నారు. ఇందులో 50 శాతం టూవీలర్ రోడ్డు ప్రమాదాలు వున్నాయని హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారే అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురై చని పోవడం, క్షతగాత్రులుగా మిగలడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు హెల్మెట్ ధరించి మోటర్‌సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచంలా వుంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రంపేట లో సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

ఐదేళ్ల వైసీపీ పాలనంతా గుంతలు పడ్డ రోడ్లే కనిపించాయని వీటితో ప్రజలు నరకం చూశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. రుద్రంపేట పంచాయతీలో 29.50 లక్షలతో నిర్మించిన నూతన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డు ప్రారంభించిన తర్వాత స్థానికుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రజల పడ్డ ఇబ్బందులు గమనించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ల నిర్మాణాలకు తొలిప్రాధా న్యతఇ చ్చారన్నారు. గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులతో పాటు నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఒక అనంతపురం జిల్లాలోని 120 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని 4 పంచాయతీల్లో 10 కోట్లతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. రుద్రంపేట నుంచి తగరకుంటకు వెళ్లే రహదారి గత ఐదేళ్లుగా పెండింగ్లో ఉందని దానిని కూడా పూర్తి చేసామన్నారు. త్వరలోనే దానిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే 80 ఫీట్ రోడ్డు అయ్యప్ప స్వామి ఆలయం వరకు మూడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు నిర్మించినట్లు చెప్పారు. వీటిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం ని యోజక వర్గంలో మరిన్ని అభి వృద్ధి పన